రైతే దేశానికి భరోసా
వ్యవసాయమే ప్రగతికి దారివి


రైతు బలం... దేశం బలం

తెలుగు రాష్ట్రాల
రైతన్నల కోసం...
రైతన్నల గొంతుక
టీ మీడియా అంకితం

- సంపుటి : 01
- సంచిక : 01
- తేదీ : 01-07-2026 బుధవారం
- పేజీలు : 08

# ఆద్రిత

వ్యవసాయ పత్రిక
( టీ మీడియా అనుబంధం )



వ్యవసాయ సాంకేతికత | పంటల సమాచారం | వాతావరణ సూచనలు | ప్రభుత్వ పథకాలు | పశుసంవర్ధకమ | మార్కెట్ ధరలు

Published From : Hyderabad, Telangana
www.tmedia.in | info@tmedia.in

రైతు సంక్షేమం | వ్యవసాయం అభివృద్ధి | గ్రామీణ ప్రగతి | ఆహార భద్రత | సమృద్ధి భారత్

Follow Us :

T MEDIA


# ఖరీఫ్ సీజన్ పై దృష్టి పెట్టండి

## ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- గుడివాడ ఎమ్మెల్యేను కలిసిన జిల్లా వ్యవసాయ అధికారి (డీడీఓ) కే. జ్యోతి రమణి



**గుడివాడ :** ప్రస్తుతం ప్రారంభమైన ఖరీఫ్ సీజన్ పై అధికార యంత్రం దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా, గతంలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన వెల్లోన్నారు.

ఇటీవల కృష్ణా జిల్లా వ్యవసాయ అధికారి (డీడీఓ) గా బాధ్యతలు చేపట్టిన కే.జ్యోతి రమణి మంగళవారం ప్రజావేదిక కార్యలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామను మర్యాదపూర్యకంగా కలిశారు. ఈ సందర్యంగా డీడీఓ ఎమ్మెల్యేర రాముకు పుష్పగుచ్ఛాలరా స్థానంలో నోట్ పుస్తకాలు అందించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నల్దోదిలలే జిల్లాలో తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యేకు వివదించారు.

రైతాంగ సమస్యల పరిష్కారంలో అధికారు చేసి కృషికి తాను పూర్తి సహకారం అందిస్తాని ఎమ్మెల్యే రాము చెప్పారు. ప్రభుత్వ అకాంక్షలకు అనుగుణంగా రైతాంగానికి మేలు చేయడంలో అధికారులు, ప్రజాపతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు.

ఎరువులు, యూరియా కొరత రాకుండా ముందస్తు ప్రణాలికతో పని చేయాలి, క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి సూచించారు. గుడివాడ వ్యవసాయ శాఖ ఏడిఏ ఎస్.కవిత, ఏవోలు భాను ప్రకాష్, అనంతలక్ష్మ డీడీఓ వెంట ఉన్నారు.

# మొలకెత్తుతున్న విత్తనం.. అయినా రైతుల్లో ఆందోళన



**బోథ్:** వర్షాకాలంలో వర్షాలు ఆశించన స్థాయిలో కురువకపోవడం వల్ల రైతుల్లో ఆందోళన నెలకొంది. భూమిలో విత్తనాలు వేయమా వద్దా అన్న సందేహంలో రైతులు విత్తనాలు వేయడం జరిగింది. అయితే వర్షాలు దోబూచులాడడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. విత్తనాలు నాటిన రైతులు వారం రోజులపాటు నింగికి మొహం వేసి వరుణుడి కరుణ కోసం వేచ చూశారు. అయితే వర్షాలు కురుడం ఆలస్యం కావడంతో వేలాది ఎకరాలలో నాటిన విత్తనాలు మొలకెత్తలేదు దీనితో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

## ఖరీఫ్ సాగు కష్టాలమయం

ఏడాది ఖరీఫ్ పంట సాగు మొదట్లోనే తమను కష్టాల్లోకి నెట్టిందని రైతులంటున్నారు. విత్తనాలు వేసిన తర్వాత సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంట మొలకెత్తలేదు. రెండవసారికి విత్తనాలు కొనుగోలు చేయ వచ్చింది. పెరిగిన ఎరువుల ధరలతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురమతున్నారు. వేసిన పంటను రెండుసార్లు వేయాలంటే ఖర్చులు తడిసి మోపిడుగుతున్నాయను రైతులంటున్నారు.

# తెలంగాణకు భారీ వర్షసూచన

## జులై 4 వరకు ఎల్లో అలర్ట్

- నైరుతి రుతుపవనాలు రాష్ట్రం వ్యాప్తంగా విస్తరణ
- జులై 4 వరకు వర్షాలు – వాతావరణ కేంద్రం
- 24 గంటల్లో ఆదిలాబాద్‌లో అత్యధిక వర్షపాతం
- ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో అలర్ట్
- ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం

తెలంగాణకు భారీ వర్ష సూచన జారీ అయింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడంతో జులై 4 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిసింది. జూన్ 8న ఆలస్యంగా మొదలైన రుతుపవనాలు ఇప్పుడు వేగవంతం అయ్యాయి. గడిచిన 24 గంటల్లో ఆదిలాబాద్ జిల్లా భరంపూర్‌లో అత్యధికంగా 9 సెంటీమీటర్ల వర్షం కురిసింది.



### విస్తరించిన రుతుపవనాలు, పెరగనున్న వానలు

రాష్ట్రవ్యాప్తంగా రుతుపవనాల కదలికలు చురుగ్గామారడంతో వర్షాలు పెరిగాయి. ముఖ్యంగా బుధవారం నుంచి వర్షాల తీవ్రత ఎక్కువయ్యేలు సూచనలు కనిపిస్తున్నాయి.

ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో వర్షాలు పడనున్నాయి. జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో కూడా భారీ వర్షాలు నమోదియ్యే అవకాశం ఉంది.

### ప్రజలకు సూచనలు

- ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం
- లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలి
- వ్యవసాయ పనులు చేయఘనుప్పుడు జాగ్రత్తలు పాటించాలి
- విద్యుత్ తీగల నుండి దూరంగా ఉండాలి